APTEL/26/A4269

# అనంత సూర్య

www.ananthasurya.com తెలుగువార్త

ప్రచురణ : అనంతపురం / శ్రీ సత్యసాయి ఎడిటర్ : సి హరికృష్ణ బుధవారం 01, జూలై 2026 సంపుటి: 01 సంచిక :36 పేజీలు : 04 వెల: 2-00/-

## అమర్‌నాథ్ యాత్రకు ఉగ్ర ముప్పు

- భద్రతను మరింత కట్టుదిట్టం చేసిన కేంద్రం
- యాత్ర మార్గాల్లో భారీగా బలగాల మోహరింపు
- అప్రమత్తంగా ఉండాలని యాత్రికులకు సూచన

న్యూఢిల్లీ, జూన్ 30: జూలై 3 నుంచి ప్రారంభం కానున్న అమర్‌నాథ్ యాత్రను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు దాడులకు పాల్పడే అవకాశం ఉందని భారత నిఘా సంస్థలు హెచ్చరించిన నేపథ్యంలో



2లో



2లో

## తిరుమల హుండీకి రూ.5.63 కోట్ల ఆదాయం

- ఒక్కరోజులో 95 వేల మందికి పైగా దర్శనం
- 21 కంపార్ట్‌మెంట్లలో భక్తుల నిరీక్షణ
- లడ్డూ, అన్నప్రసాదాల పంపిణీ కొనసాగింపు

తిరుమల, జూన్ 30 : తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుండటంతో ఆలయంలో రద్దీ కొనసాగుతోంది. సోమవారం ఒక్కరోజే శ్రీవారి హుండీకి రూ.5.63 కోట్ల ఆదాయం సమకూరినట్లు తిరుమల తిరుపతి

## భారత సైన్యానికి కొత్త అధిపతి

2వ పేజీలో


- జనరల్ ధీరజ్ సేథ్ బాధ్యతల స్వీకరణ
- జనరల్ ఉపేంద్ర ద్వివేది పదవీ విరమణ
- నాలుగు దశాబ్దాల సైనిక అనుభవం

న్యూఢిల్లీ, జూన్ 30 : భారత సైన్యానికి 31వ సైన్యాధిపతిగా జనరల్ ధీరజ్ సేథ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. పదవీ విరమణ చేసిన జనరల్ ఉపేంద్ర ద్వివేది నుంచి ఆయన బాధ్యతలను



## ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా - అభివృద్ధి పథంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం

విజయవాడ నవ తెలుగంగ ప్రతినిధి: ప్రజా సంక్షేమమే పరమావధిగా, శాసనసభ్యులు - వై. సుజనా చౌదరి నాయకత్వంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం విద్య, వైద్యం, సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది.విద్యకు ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, నాణ్యమైన విద్య అందేలా నిరంతరం కృషి చేస్తున్నారు.ఆరోగ్య రంగంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఆరోగ్య శిబిరాలు, వైద్య సదుపాయాల మెరుగుదల, ప్రజారోగ్య కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు.సంక్షేమం మరియు సేవా కార్యక్రమాల్లో, ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తూ, అవసరమైన వారికి తన వంతు సహాయాన్ని అందిస్తున్నారు.అలాగే, సుజనా ఫౌండేషన్ ద్వారా తన స్వంత నిధులతో పేదలు, విద్యార్థులు, వృద్ధులు, మహిళలు మరియు అవసరమైన కుటుంబాలకు విద్యా సహాయం, వైద్య సహాయం, సామాజిక సేవా కార్యక్రమాలు, ఇతర ప్రజాహిత కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ సేవాభావాన్ని చాటుతున్నారు.అభివృద్ధి -సేవ - సంక్షేమం అనే లక్ష్యాలతో ప్రతి ఇంటి అభ్యున్నతికి, ప్రతి కుటుంబ సంతోషానికి, ప్రతి పౌరుని భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న గౌరవ ఎమ్మెల్యే శ్రీ వై. సుజనా చౌదరి గారికి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ప్రజల హృదయపూర్వక అభినందనలు."ప్రజల విశ్వాసమే మా బలం. ప్రజాసేవే మా ధ్యేయం." భారత్ మాతాకి జై మీ 4 పైలా సురేష్ బాబు బీజేపీ కార్యదర్శి ఎన్టీఆర్ జిల్లా.




## మామిడి రైతులకు మద్దతుగా వైఎస్సార్‌సీపీ నిరసన



2లో

- జీడీ నెల్లూరులో భారీ ఆందోళన
- మద్దతు ధర కల్పించాలని డిమాండ్
- రైతుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి

చిత్తూరు, జూన్ 30 : మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జీడీ నెల్లూరు మండల కేంద్రంలో మంగళవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. రైతులతో కలిసి పార్టీ నాయకులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు, తిరుపతి జిల్లాల వైఎ-స్సార్‌సీపీ అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ మామిడి రైతులు కనీస మద్దతు ధర లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. పంట పండించేందుకు భారీగా పెట్టుబడులు పెట్టిన రైతులకు సరైన ధర లభించక తీవ్ర నష్టాలు వస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు.మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ రైతుల కష్టాలను ప్రభుత్వం వెంటనే గుర్తించి మామిడి పంటకు గిట్టుబాటు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులు తమ పంటను నష్టాలకు అమ్ముకోవాల్సిన



2లో

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

- అచ్చెన్నాయుడికి వినతుల వెల్లువ
- ఉద్యోగ సంఘాల సమస్యలపై చర్చ
- అధికారులకు తక్షణ చర్యల ఆదేశాలు

శ్రీకాకుళం, జూన్ 30 : ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో టెక్కలి నియోజకవర్గంలోని నందిగాం, సంతబొమ్మాళి మండలాలతో పాటు జిల్లాలోని

# ఖనిజ సంపదతో ఆదాయం పెంచాలి

- గనుల శాఖపై సీఎం సమీక్ష
- విలువ జోడింపుపై ప్రత్యేక దృష్టి
- మార్కెట్ అవకాశాల అధ్యయనానికి ఆదేశం

అమరావతి, జూన్ 30 : రాష్ట్ర ఖనిజ సంపదను సమర్థవంతంగా వినియోగించి ఆదాయాన్ని పెంచే అవకాశాలపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో గనుల శాఖకు సంబంధించిన అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో



2వ పేజీలో

## ఆరోగ్యవంతమైన భారత్‌తోనే వికసిత భారత్

2వ పేజీలో

- వైద్య విద్యకు ప్రభుత్వ ప్రాధాన్యం
- సూపర్ స్పెషాలిటీ వైద్యులకు బాధ్యత గుర్తుచేసిన నడ్డా
- వైద్య మౌలిక వసతుల బలోపేతంపై దృష్టి



## తాగు నీటి పైపు లైన్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

విజయవాడ అనంత సూర్య ప్రతినిధి:స్థానిక 54 వ డివిజన్, అంబోతుల వారి విధిలో జరుగుతున్న తాగునీటి పైపులైన్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి పరిశీలించారు. ఈ ప్రాంతంలో పైప్ లైన్ లీక్ అయ్యి గత వారం రోజులుగా తాగునీటి సరఫరాలో జాప్యం ఏర్పడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. పైప్ లైన్లు మరమ్మత్తులు చేసి తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని అంబోతుల వారి వీధి లోని ప్రజలు పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయాన్ని సంప్రదించారు కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఈ ఈ శ్రీనివాసరావు తో మాట్లాడి లీకేజీలను అరికట్టి హౌస్ సర్వీస్ కనెక్షన్ లను వేగవంతం చేయాలన్నారు.పైపులైన్ల మరమ్మతులు వేగవంతం చేశామని రెండు రోజుల్లో తాగునీటి సరఫరా




2లో

## ఆయిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న ప్రైవేట్ బస్సు

- విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ప్రమాదం
- టైర్ పేలడంతో అదుపుతప్పిన బస్సు
- 10 మందికి గాయాలు.బస్సులో 46 మంది ప్రయాణికులు

3లో

నందిగామ, జూన్ 30: విజయవాడ -హైదరాబాద్ జాతీయ రహదారిపై మంగళవారం ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఆయిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో



# తిరుమల హుండీకి రూ.5.63 కోట్ల ఆదాయం

(మొదటి పేజీ తర్వాత)

దేవస్థానం అధికారులు వెల్లడించారు. అదే రోజు మొత్తం 95,498 మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీ కారణంగా తిరుమలలో ప్రస్తుతం 21 కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. టైమ్‌స్లాట్ టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు స్వామివారి దర్శనానికి సుమారు 10 నుంచి 12 గంటల సమయం పడుతున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. వారాంతం ముగిసినప్పటికీ భక్తుల రాక తగ్గకపోవడంతో దర్శన ఏర్పాట్లు మరింత విస్తరించారు.సోమవారం 30,231 మంది భక్తులు శ్రీవారికి తలనీలాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. కళ్యాణకట్టల్లో తలనీలాల సమర్పణ ప్రక్రియ సజావుగా సాగేందుకు టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ప్రసాదాల పంపిణీ కూడా పెద్ద ఎత్తున కొనసాగింది. ఒక్కరోజులోనే 4.34 లక్షల లడ్డూ ప్రసాదాలను టీటీడీ విక్రయించింది. భక్తుల అవసరాలకు అనుగుణంగా లడ్డూల తయారీ, పంపిణీ ప్రక్రియను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.అన్నప్రసాద భవనాల్లో 2.58 లక్షల మంది భక్తులకు ఉచిత భోజన సదుపాయం కల్పించినట్లు టీటీడీ తెలిపింది. భక్తులకు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు. తిరుమలకు వచ్చే ప్రతి భక్తికి అన్నప్రసాదం అందించాలనే లక్ష్యంతో ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. అదేవిధంగా తిరుమలలో వైద్య సేవలు కూడా నిరంతరం అందుబాటులో ఉంచారు. సోమవారం 3,172 మంది భక్తులకు వైద్య సేవలు అందించినట్లు టీటీడీ వెల్లడించింది. భక్తుల రద్దీ దృష్ట్యా దర్శనం, వసతి, ప్రసాదం, వైద్యం తదితర అన్ని సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తర్వాత)

వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధుల నుంచి ఆయన వినతిపత్రాలు స్వీకరించారు. ప్రతి ఒక్కరి సమస్యను స్వయంగా అడిగి తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అభివృద్ధి అధికారుల సంఘం ప్రతినిధులు మంత్రిని కలిసి పలు డిమాండ్లను వినిపించారు. పీఆర్సీ అమలు, రీ-కేటగరైజేషన్, పదోన్నతుల్లో న్యాయం చేయాలని, పంచాయతీరాజ్ శాఖను గ్రామ సచివాలయ శాఖ నుంచి వేరు చేయాలని కోరారు. అలాగే బీఎల్‌వో విధుల నుంచి మినహాయింపు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని మంత్రి తెలిపారు.కొత్త పింఛన్లు మంజూరు చేయడం, అర్హులైన పేదలకు గృహాలు కేటాయించడం, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలను పరిష్కరించడం, మౌలిక వసతులను మెరుగుపరచడం వంటి అంశాలపై ప్రజలు పెద్ద సంఖ్యలో వినతులు సమర్పించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి విజ్ఞప్తిని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. వినతిపత్రాల స్వీకరణ అనంతరం సంబంధిత శాఖల అధికారులతో మంత్రి నేరుగా ఫోన్‌లో మాట్లాడి ప్రజల సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించబోమని హెచ్చరించారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయికి సమర్థవంతంగా చేరుతాయని అచ్చెన్నాయుడు అన్నారు. ప్రతి సమస్యను మానవీయ కోణంలో పరిశీలించి పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పరిపాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతంగా అమలు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు కొనసాగిస్తామని, ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు.

# ఆయిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న ప్రైవేట్ బస్సు

(మొదటి పేజీ తర్వాత)

సుమారు 10 మంది ప్రయాణికులు గాయపడగా, బస్సులో మొత్తం 46 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం భీమవరం నుంచి హైదరాబాద్ వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రయాణిస్తున్న సమయంలో ఒక్కసారిగా టైర్ పేలింది. దీంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోయిన బస్సు ముందుగా డివైడర్‌ను ఢీకొట్టి, అనంతరం రోడ్డుపై నిలిపి ఉన్న ఆయిల్ ట్యాంకర్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో గాయపడిన వారిని స్థానికులు, పోలీసులు వెంటనే సమీప ఆస్పత్రులకు తరలించారు. ప్రయాణికులలో పలువురికి స్వల్ప గాయాలు కాగా, మరికొందరికి చికిత్స అందిస్తున్నారు.ఘటనతో జాతీయ రహదారిపై కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు, రహదారి సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తుండగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు.

# తాగు నీటి పైపు లైన్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తర్వాత)

పునరుద్ధరిస్తామని ఈ ఈ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. మాజీ కార్పొరేటర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్ ,55 వ డివిజన్ బీజేపీ ఇన్చార్జ్ యర్రంశెట్టి విశ్వేశ్వరరావు, 54 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు తారిక్ అజీజ్, జనసేన అధ్యక్షుడు బీ దుర్గాప్రసాద్,తదితరులు పనులను పర్యవేక్షించారు.



# సముద్రంలో ఆరుగురి ప్రాణాలు కాపాడిన కోస్ట్ గార్డ్

మంగళూరు, జూన్ 30: మంగళూరు తీరానికి సమీపంలో ప్రమాదానికి గురైన మత్స్య పడవలో చిక్కుకున్న ఆరుగురు జాలర్లను భారత తీర రక్షక దళం సురక్షితంగా రక్షించింది. సముద్రం అల్లకల్లోలంగా ఉన్నప్పటికీ వేగంగా స్పందించిన కోస్ట్ గార్డ్ బృందం సమర్థవంతమైన సహాయక చర్యలు చేపట్టి వారిని ప్రాణాపాయం నుంచి కాపాడింది. భారత తీర రక్షక దళానికి చెందిన 'సచేత్' నౌక జూన్ 29న అత్యవసర సమాచారాన్ని అందుకున్న వెంటనే ఘటన స్థలానికి చేరుకుంది. 'మంజు మాథా' అనే మత్స్య పడవ సముద్ర అలల ధాటికి దెబ్బతిని అడుగు భాగంలో పగుళ్లు ఏర్పడటంతో నీరు లోనికి చేరి ప్రమాదకర పరిస్థితి నెలకొంది. దీంతో పడవలో ఉన్న జాలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రమాద స్థితిని గుర్తించిన కోస్ట్ గార్డ్ సిబ్బంది రిమోట్ ఆధారిత లైఫ్‌బోయ్‌లను వినియోగించి జాలర్లను ఒక్కొక్కరిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ప్రతికూల వాతావరణం మధ్య కూడా అత్యంత సమర్థవంతంగా రక్షణ చర్యలు నిర్వహించి అందరి ప్రాణాలను కాపాడారు. ఈ ఆపరేషన్‌ను అధికారులు విజయవంతంగా పూర్తి చేశారు.రక్షించిన ఆరుగురిని వైద్య పరీక్షలు, అవసరమైన సహాయం కోసం న్యూ మంగళూరు నౌకాశ్రయానికి తరలిస్తున్నారు.



# ఆరోగ్యవంతమైన భారత్‌తోనే వికసిత భారత్

(మొదటి పేజీ తర్వాత)

న్యూఢిల్లీ, జూన్ 30: ఆరోగ్యవంతమైన భారత్ నిర్మాణం ద్వారానే వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించగలమని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా అన్నారు. న్యూఢిల్లీలోని లివర్ అండ్ బిలియరీ సైన్సెస్ సంస్థ 10వ స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని పట్టాలు అందజేశారు. దేశంలో వైద్య విద్య, ఆరోగ్య సేవల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం సమగ్రంగా కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో వైద్య విద్యలో మౌలిక వసతులతో పాటు విద్యా నాణ్యత పెంపుపైనా సమాన దృష్టి సారించామని నడ్డా తెలిపారు. వైద్య కళాశాలల ఏర్పాటు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల విస్తరణ, అత్యాధునిక సాంకేతికత వినియోగం వంటి అంశాల్లో దేశం గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. వైద్య విద్యను కాలానుగుణంగా మార్చేందుకు అనేక సంస్కరణలు అమలు చేస్తున్నామని చెప్పారు.సూపర్ స్పెషాలిటీ విద్యను అభ్యసించడం ఒక ప్రత్యేక అవకాశం మాత్రమే కాకుండా సమాజం పట్ల బాధ్యత కూడా అని నడ్డా పేర్కొన్నారు. అత్యున్నత విద్యను పూర్తి చేసిన వైద్యులు తమ సేవలను ప్రజల సంక్షేమానికి అంకితం చేయాలని సూచించారు. గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో కూడా నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు యువ వైద్యులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దేశంలో వైద్య మౌలిక వసతుల అభివృద్ధితో పాటు వైద్యుల సంఖ్య పెంపుపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని కేంద్ర మంత్రి తెలిపారు. వైద్య విద్యలో ఆధునిక సాంకేతికత, పరిశోధనలకు ప్రాధాన్యం కల్పిస్తూ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సంస్థలను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు.లివర్ అండ్ బిలియరీ సైన్సెస్ సంస్థ వైద్య సేవలు, పరిశోధన, సూపర్ స్పెషాలిటీ వైద్య విద్యలో దేశంలో ప్రత్యేక గుర్తింపు పొందిందని నడ్డా ప్రశంసించారు. ఈ సంస్థ నుంచి పట్టభద్రులవుతున్న విద్యార్థులు తమ నైపుణ్యాలను సమాజ సేవకు వినియోగించాలని సూచించారు. వైద్య వృత్తిలో నైతిక విలువలు, సేవాభావం అత్యంత ముఖ్యమని అన్నారు. స్నాతకోత్సవ కార్యక్రమంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు అభినందనలు తెలిపిన నడ్డా, ఆరోగ్య రంగంలో భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలబెట్టడంలో యువ వైద్యులు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. సమాజ ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో వైద్యులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# అమర్‌నాథ్ యాత్రకు ఉగ్ర ముప్పు

(మొదటి పేజీ తర్వాత)

కేంద్ర ప్రభుత్వం భద్రతను మరింత కట్టుదిట్టం చేసింది. యాత్ర మార్గాల్లో పోలీసు, కేంద్ర భద్రతా బలగాలను భారీ సంఖ్యలో మోహరించడంతో పాటు అత్యాధునిక నిఘా వ్యవస్థలను ఏర్పాటు చేసింది. యాత్రికుల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. నిఘా వర్గాల సమాచారం ప్రకారం పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితుల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ భారత్‌లో అలజడి సృష్టించే ప్రయత్నాలు చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ క్రమంలో అమర్‌నాథ్ యాత్రను లక్ష్యంగా చేసుకుని కుట్రలు జరిగే అవకాశాలపై భద్రతా సంస్థలు అప్రమత్తమయ్యాయి.జమ్ముకశ్మీర్‌లోని అటవీ ప్రాంతాల్లో దాక్కున్న ఉగ్రవాదులతో పాకిస్థాన్‌కు చెందిన వర్గాలు సంప్రదింపులు జరుపుతున్నట్లు నిఘా సంస్థలు గుర్తించినట్టు సమాచారం. పెద్ద ఎత్తున దాడులు జరిగేలా వారిని ప్రేరేపించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానంతో భద్రతా సంస్థలు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో యాత్ర మార్గంలోని ప్రతి ప్రాంతాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షిస్తున్నారు. యాత్రికుల రక్షణ కోసం కృత్రిమ మేధ ఆధారిత అత్యాధునిక కెమెరాలు, డిజిటల్ స్కానింగ్ వ్యవస్థలు, డ్రోన్ నిఘా వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. యాత్ర మార్గంలోని అన్ని కీలక ప్రాంతాల్లో అదనపు భద్రతా బలగాలను మోహరించి నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను కూడా సిద్ధంగా ఉంచారు.ఇదిలా ఉండగా జమ్ముకశ్మీర్‌లోని రాజౌరీ జిల్లాలో ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు విస్తృతంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. దట్టమైన అటవీ ప్రాంతాల్లో ప్రత్యేక ఆపరేషన్‌లు నిర్వహిస్తూ అనుమానాస్పద కదలికలపై నిఘా పెంచాయి. ఉగ్రవాదుల సంచారాన్ని పూర్తిగా అడ్డుకునే లక్ష్యంతో భద్రతా సంస్థలు సమన్వయంతో పనిచేస్తున్నాయి.

# భారత సైన్యానికి కొత్త అధిపతి

(మొదటి పేజీ తర్వాత)

అధికారికంగా చేపట్టారు. నాలుగు దశాబ్దాలకు చేరువైన సుదీర్ఘ సైనిక సేవా అనుభవంతో జనరల్ ధీరజ్ సేథ్ భారత సైన్యానికి నాయకత్వం వహించనున్నారు. జనరల్ ఉపేంద్ర ద్వివేది దేశానికి నాలుగు దశాబ్దాలకుపైగా విశిష్ట సేవలు అందించి జూన్ 30న పదవీ విరమణ చేశారు. ఆయన హయాంలో సరిహద్దు భద్రత, సైనిక సంస్కరణలు, ఆధునికీకరణ, కార్యాచరణ సామర్థ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రక్షణ శాఖ పేర్కొంది. ఆయన సేవలను ఈ సందర్భంగా సైన్యం అభినందించింది. కొత్త సైన్యాధిపతి జనరల్ ధీరజ్ సేథ్ తన సైనిక జీవితంలో కార్యాచరణ, వ్యూహాత్మక ప్రణాళిక, సామర్థ్యాల అభివృద్ధి, సంస్థాగత నిర్వహణ వంటి కీలక విభాగాల్లో విస్తృత అనుభవాన్ని సంపాదించారు. భారత సైన్యాన్ని ఆధునికీకరించడంలో, యుద్ధ సామర్థ్యాలను మరింత బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించినట్లు అధికారులు తెలిపారు.దేశ భద్రతకు అనుగుణంగా మారుతున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు సైన్యాన్ని మరింత సమర్థంగా తీర్చిదిద్దే దిశగా జనరల్ ధీరజ్ సేథ్ నాయకత్వం కీలకంగా మారనుందని రక్షణ వర్గాలు భావిస్తున్నాయి. ఆధునిక సాంకేతికత వినియోగం, వ్యూహాత్మక సామర్థ్యాల పెంపు, సైనిక సంస్కరణలకు ఆయన ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. సరిహద్దు భద్రతతో పాటు దేశ రక్షణ అవసరాలకు అనుగుణంగా సైన్యాన్ని మరింత బలోపేతం చేయడం, భవిష్యత్ అవసరాలకు తగిన విధంగా మార్పులు తీసుకురావడం కొత్త సైన్యాధిపతి ముందున్న ప్రధాన బాధ్యతలుగా భావిస్తున్నారు. దేశ భద్రతకు అత్యున్నత ప్రాధాన్యమిస్తూ సైన్యం తన విధులను సమర్థంగా కొనసాగించనుంది.

# ఖనిజ సంపదతో ఆదాయం పెంచాలి

(మొదటి పేజీ తర్వాత)

ఆయన పలు కీలక సూచనలు చేశారు. ఖనిజ వనరులను విలువ జోడింపుతో వినియోగించి రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మరింత తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఖనిజ సంపదపై మార్కెట్ క్యాపిటలైజేషన్‌కు ఉన్న అవకాశాలను సమగ్రంగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రపంచ మార్కెట్లలో డిమాండ్, పెట్టుబడుల అవకాశాలు, పరిశ్రమల అవసరాలను దృష్టిలో ఉంచుకుని దీర్ఘకాలిక కార్యాచరణ రూపొందించాలని అధికారులకు ఆదేశించారు. ఖనిజ రంగంలో ఆధునిక విధానాలను అమలు చేయాలని సూచించారు.బీచ్ శాండ్, రేర్ ఎర్త్ మినరల్స్, ముడి ఇనుము వంటి విలువైన ఖనిజాలకు అంతర్జాతీయ మార్కెట్లలో మంచి డిమాండ్ ఉందని సీఎం తెలిపారు. ఈ ఖనిజాలను ముడి రూపంలో విక్రయించకుండా విలువ జోడించి పరిశ్రమల ద్వారా ఉత్పత్తులుగా మార్చితే రాష్ట్రానికి మరింత ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. దీనిపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. ఖనిజ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు పారదర్శక విధానాలు అమలు చేయాలని, పరిశ్రమలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఖనిజ వనరుల వినియోగంలో పర్యావరణ పరిరక్షణకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఖనిజ సంపదను భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వినియోగించాలన్నారు.రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో గనుల రంగం కీలక పాత్ర పోషిస్తుందని సీఎం పేర్కొన్నారు. ఖనిజ ఆధారిత పరిశ్రమల అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రభుత్వ ఆదాయం కూడా గణనీయంగా వృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ రంగంలో సాంకేతికత, పెట్టుబడులు, విలువ జోడింపు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశంలో గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, గనుల శాఖ, ఆర్థిక శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మామిడి రైతులకు మద్దతుగా వైఎస్సార్‌సీపీ నిరసన

(మొదటి పేజీ తర్వాత)

పరిస్థితి ఏర్పడిందని, దీనిపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ రంగాన్ని ఆదుకునే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. నిరసన కార్యక్రమంలో పాల్గొన్న రైతులు కూడా తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. పంటకు తగిన ధర లేక ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నామని, రుణభారం పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మార్కెట్ జోక్యం చేసుకుని మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో నియోజకవర్గ సమన్వయకర్త కృపాలక్ష్మి, చిత్తూరు నియోజకవర్గ ఇన్‌చార్జి విజయానంద రెడ్డి, మాజీ ఎంపీ రెడ్డప్ప, చంద్రగిరి పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు వల్లివేడు పృథ్వీ రెడ్డి, పూతలపట్టు సమన్వయకర్త సునీల్ కుమార్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వైఎస్సార్‌సీపీ నాయకులు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మామిడి రైతుల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని నాయకులు ప్రకటించారు.

## నిజాయితీ చాటుకున్న దివ్యాంగుడు కుదే మారెప్ప.

# దొరికిన బంగారం,నగదు పోలీసులకు అప్పగింత

పెద్దకడబూరు, జూలై 30 (కర్నూలు) ( అనంత సూర్య): కర్నూల్ జిల్లా పెద్దకడబూరు గ్రామానికి చెందిన దివ్యాంగుడు కుదే మారెప్పకు మంగళవారం



మార్గ మధ్యలో ఒక పర్సు దొరికినట్లు సమాచారం.అందులో రెండున్నర తులాల బంగారు నెక్లెస్, రెండు కమ్మలు, మావిటీలు సుమారు 1300 రూపాయలు నగదు ఉన్నట్లు తెలుస్తోంది. మారెప్ప వెంటనే వాటిని స్థానిక పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. పోలీసులు విచారణ చేయగా పర్సు యజమాని చాకలి మధుగా గుర్తించారు.బంగారం,నగదును వారికి అప్పగించారు. ఈ సందర్భంగా నిజాయితీ చాటుకున్న కుదే మారెప్పను పోలీసులు సన్మానించి అభినందించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా వాయిస్ ఆఫ్ సిటిజన్స్

పామర్రు అనంత సూర్యప్రతినిధి: పామర్రు నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగవంతంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా పామర్రు--మొవ్వ ప్రధాన రహదారిపై నాగపట్నం రొయ్యల ఫ్యాక్టరీ సమీపం నుంచి అయ్యంకి మీదుగా మొవ్వ కోర్టు వరకు ఉన్న ఆర్ బిబి రహదారిని ఆధునీకరించేందుకు రూ. 2.50 కోట్ల నిధులతో 1.6 కిలోమీటర్ల కొత్త రోడ్డు నిర్మాణానికి, అలాగే రూ. 80 లక్షల వ్యయంతో జరుగుతున్న రోడ్డు మరమ్మత్తు పనులను పరిశీలించిన పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా . పశ్చిమ ఆసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల కారణంగా తారు (బిటుమెన్) సరఫరాలో ఏర్పడిన అంతరాయాలతో పనులుఆలస్యమయ్యాయని, ప్రస్తుతం తారు అందుబాటులోకి రావడంతో యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పనులను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే చొరవతో అయ్యంకి, మొవ్వ గ్రామాల స్థానిక ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## ఐక్యంగాకదులుదాం హక్కుల కోసం పోరాడుదాం

శ్రీకాకుళం అనంత సూర్య ప్రతినిధి : ఏపీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ జోగి



నాయుడు జిల్లా అధ్యక్షులు జి షణ్ముఖరావు. శ్రీకాకుళంలో జూలై 8న ఏపీజేఎఫ్ బిమహాసభ-జర్నలిజం సవాళ్లు అనే అంశంపై చర్చ. హాజరుకానున్న అతిరథ మహారథులు,జర్నలిస్టులు-ఏపీజేఎఫ్ గోడ పత్రిక ఆవిష్కరణ. శ్రీకాకుళం ఐక్య ఉద్యమాల ద్వారానే హక్కులను సాధించుకోవచ్చునని ఏపీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ జోగి నాయుడు, జిల్లా అధ్యక్షులు జి షణ్ముఖరావు లు పేర్కొన్నారు. ఇందుకు ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం సరైన వేదిక అని చెప్పారు. జిల్లాలో ఉన్న జర్నలిస్టులంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నేత కొంక్యాన వేణుగోపాల్ రావు, ఐ ఎఫ్ డబ్ల్యూ జె రాష్ట్ర నేతలు ఎన్ ఈశ్వరరావు, ఎంవీ మల్లేశ్వరరావు మాట్లాడుతూ శ్రీకాకుళం ఐక్యతకు చిహ్నమని, సోదరభావంతో ఏపీజేఎఫ్ మహాసభను విజయవంతం చేస్తామని చెప్పారు. సామాజికవేత్త గేదెల ఇందిరా ప్రసాద్ మాట్లాడుతూ కూడుకున్నదని జర్నలిస్టులంతా ఉద్యమకారులని పేర్కొన్నారు.ఏపీజేఎఫ్ మహాసభకు తన వంతు సహాయం అందిస్తానని ప్రకటించారు.-జూలై 8న మహాసభ . ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ ఫోరం ( ఏపీజేఎఫ్ ) శ్రీకాకుళం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జూలై 8, 2026 బుధవారం నాడు “మహాసభ”నిర్వహించనున్నారు. శ్రీకాకుళంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది.ఈ మహాసభలో ముఖ్యంగా ‘జర్నలిజం సవాళ్లు’ అనే అంశంపై ప్రత్యేక చర్చా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ప్రస్తుత కాలంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, వృత్తిపరమైన సవాళ్లపై ఈ సభలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఐక్యతతో హక్కుల సాధన. “ఐక్యంగా ఉందాం. హక్కులకై పోరాడుదాం” అనే నినాదంతో, నిజమైన జర్నలిస్టులకు ఇదొక నిఖార్సైన వేదికగా నిలవనుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.షణ్ముఖరావు, రాష్ట్ర కార్యదర్శి ఎస్.జోగినాయుడు మరియు ఇతర ముఖ్య నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులందరూ కలిసికట్టుగా కదలివచ్చి ఈ మహాసభను విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు.సమాజ శ్రేయస్సు కోసం, వృత్తి ధర్మాన్ని కాపాడుకుంటూ నిజాయితీతో పనిచేసే జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని చాటేలా ఈ సభ సాగుతుందని, జర్నలిస్టు కుటుంబ సభ్యులందరూ ఇందులో భాగసా-్వములు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘాలు ప్రతినిధులు డాక్టర్ గంజి ఆర్ ఎజ్రా, చింతపల్లి నాగభూషణరావు, శ్రద్ధానంద పట్నాయక్ (కలియ), బొడ్డేపల్లి ప్రసాదరావు, రౌతు సూర్యనారాయణ, గుజ్జల సూర్యనారాయణ, సీపాన రమేష్ కుమార్,టెంక శ్రీను, ఆర్ బాలకృష్ణ, వి ధనుంజయ , ఈశ్వర్, ఆనంద్, కొండ బాబు, శంకర్, గొండు సాయి, మణి, ఆకుల కృష్ణ, పుష్ప, రహీమ్, బాలు, పృధ్వి, రామకృష్ణ, శ్యామ్, బమ్మిడి వేణు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ జిల్లా పర్యటన...

# జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంత కలెక్టరేట్ జూన్ 30 (అనంత సూర్య): జులై 1 న భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

అనంతపురం జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ జిల్లా పర్యటనకు రానున్నారని కలెక్టర్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి నారా లోకేష్ బుధవారం ఉదయం 06:30 గంటలకు గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి గ్రామం రెసిడెన్స్ నుంచి బయలుదేరి విజయవాడ విమానాశ్రయం చేరుకుంటారు. విజయవాడ విమానాశ్రయం నుంచి ఉదయం 07:20 గంటలకు బయలుదేరి ఉదయం 8:00 గంటలకు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారు. పుట్టపర్తి ఎయిర్పోర్ట్ నుంచి ఉదయం 8:15 గంటలకు బయలుదేరి రోడ్డు మార్గం ద్వారా ఉదయం 10:00 గంటలకు అనంతపురం జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీకి చేరుకుంటారు. ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం యొక్క మొదటి స్నాతకోత్సవానికి హాజరవుతారు. మధ్యాహ్నం 12:30 గంటలకు సెంట్రల్ యూనివర్సిటీ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 02:30 గంటలకు పుట్టపర్తి ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారు. మధ్యాహ్నం 02:45 గంటలకు పుట్టపర్తి ఎయిర్పోర్ట్ నుంచి బయలుదేరి తిరుపతికి మంత్రివర్యులు నారా లోకేష్ వెళతారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# పారిశుధ్య పనులు, ఐవిఆర్ఎస్ కాల్స్ సమీక్ష సమావేశం - కమిషనర్ జస్వంత రావు

అనంత కలెక్టరేట్ జూన్ 30 (అనంత సూర్య): అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య నిర్వహణ మరింత పటిష్టంగా ఉండేందుకు, ప్రజల నుండి వస్తున్న ×ఎ=గా ఫీడ్‌బ్యాక్ పై అనంత నగర కమిషనర్ జాశ్వంత్ రావ్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.కమిషనర్ చాంబర్ లో జరిగిన ఈ సమావేశానికి మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ తోపాటు శానిటేషన్ ఇన్స్పెక్టర్లు,శానిటరీ సెక్రెటరీలు, పలువురు అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మన ఇల్లు ఎలా శుభ్రంగా ఉంచుకుంటామో డస్ట్ బిన్ వద్ద కూడా అలాగే ఉండాలి అనే స్ఫూర్తితో పని చేయాలన్నారు. ప్రతి డస్ట్ బిన్ వద్ద రోజూ రెండు పూటలా శుభ్రత పనులు, చుట్టుపక్కల చెత్త, దుమ్ము పోగు పడకుండా చూడాలని ఆదేశించారు.చెత్త వాహనాలు నిర్దేశిత సమయానికి వచ్చి చెత్త



తీసుకెళ్లేలా పర్యవేక్షించుకోవాలని స్పష్టం చేశారు. ఎక్కడైనా డస్ట్ బిన్ దెబ్బతిన్నా, నిండిపోయినా వెంటనే రిపోర్ట్ ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయి పర్యవేక్షణ కఠినతరం చేయాలన్నారు.శానిటేషన్ ఇన్స్పెక్టర్స్ మరియు శానిటరీ సెక్రెటరీస్ ఉదయం 5.30 -10.30 గంటల మధ్య, మధ్యాహ్నం 2.30-5.30 గంటల మధ్య తప్పనిసరిగా వార్డుల్లో తిరగాలని ఆదేశించారు. స్వీపర్స్ హాజరు, పని తీరు, చెత్త సేకరణ తీరును స్వయంగా పరిశీలించాలి. ప్రతి రోజు పర్యటన రిపోర్ట్ ను వాట్సాప్ గ్రూప్ లో ఫోటోలతో సహా పెట్టాలన్నారు.

ప్రజా భాగస్వామ్యం - స్వచ్ఛ అనంతపురం నగరాన్ని స్వచ్ఛంగా ఉంచడం అధికారుల బాధ్యతన్నారు. ప్రతి పౌరుడు సైతం బాధ్యతగా వ్యవహరించేలా అధికారుల పనితీరు ఉండాలన్నారు.ఇంటి వద్ద నుండే తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని, రోడ్లపై, ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా నిర్దేశించిన డస్ట్ బిన్ లలోనే వేయాలని ప్రజలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. పాఠశాలలు, కాలనీ సంఘాల ద్వారా అవగాహన కార్యక్రమాలు పెట్టాలని కార్పొరేషన్ ఆరోగ్యాధికారికి సూచించారు.


# ఐక్య ఉద్యమమే ఉద్యోగుల హక్కుల సాధనకు ఏకైక మార్గం ఏపీ జేఏసీ అమరావతి


అనంత మునిసిపల్, జూన్ 30:( అనంత సూర్య): ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు రాష్ట్ర ఉద్యమ కార్యాచరణ కమిటీ ఆదేశాల మేరకు, , ఈ రోజు 30-06-2026 వ తేది అనంతపురము టౌన్ లోని మునిసిపల్ ఆఫీస్ , హార్టికల్చర్, సిరికల్చర్ ఆఫీస్ ఉద్యోగులను ఏపీ జేఏసీ అమరావతి, అనంతపురము జిల్లా శాఖ తరుపన కలిసి ఉద్యోగుల కొరకు ఏపీజేఏసీ అమరావతిలి చేపట్టే ఈ న్యాయమైన పోరాటం లో అందరు కలిసి రావాలని కోరుతూ ఢ మన డిమాండ్స్ ను ఉద్యోగుల వివరించడమైనది. అదేవిధంగా ఏపీ జేఏసీ అమరావతి ఆధ్వర్యంలో 21-07-2026 వ తేది న అనంతపురము లో జరుగు “ లిఉద్యమ సన్నద్ధం “ సభకు అన్ని శాఖల ఉద్యోగులు పూర్తి స్థాయిలో పాల్గొని, ఉద్యమ సన్నద్ధం సభ విజయానికి మీరందరు సహకరించాలని కోరడమైనది.ఈ కార్యక్రమం లో అనంతపురము ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ =. చీ. దివాకర్ రావు, ట్రెజరర్ సంతోష్ గౌడ్, నాల్గవ తరగతి ఉద్యోగుల రాష్ట్ర సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ.తోట చెన్నప్ప, వెంకట శివ ప్రసాద్, ఆర్గనైజషన్ సెక్రెటరీ, ఎ=ూం



అసోసియేషన్ అధ్యక్షులు ఓబులేసు మరియు పెద్ద రెడ్డప్ప ఏపీజేఏసీ అమరావతి లోని ఇతర సంఘ నాయకులు పాల్గొన్నారు.

# పంపనూరు క్షేత్ర అభివృద్ధికి తొలి విరాళం అందజేసిన పరిటాల సునీత





అనంతపురం, జూన్ 30 అనంత సూర్య : జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆత్మకూరు మండలం పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తొలి విరాళాన్ని అందజేశారు. వేలాది మంది భక్తులతో నిత్యం ఆధ్యాత్మిక వాతావరణం కనిపించే పంపనూరు క్షేత్రంలో పలు భవనాల నిర్మాణం, ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టాలని చాలా రోజుల నుంచి ప్రతిపాదన ఉంది. అయితే ఇందుకు భారీ స్థాయిలో నిధులు కావాల్సి ఉందని ఆలయ అధికారులు, అర్చకులు, గ్రామస్థులు ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి తీసుకెళ్లారు. ఆమె వెంటనే దేవాదాయశాఖ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే సునీత చొరవతో ప్రభుత్వం రూ.14.20 కోట్లు నిధులను మంజూరు చేసింది. మొదటి విడతగా 6కోట్ల 70లక్షల రూపాయలు విడుదల చేస్తూ పనులు ప్రారంభించడానికి అనుమతులిచ్చింది. ప్రస్తుతం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులకు మ్యాచింగ్ గ్రాంట్ క్రింద మొదటి విడతగా 1కోటి 34 లక్షలు అవసరం ఉన్న నేపథ్యంలో విరాళాల సేకరణ చేపట్టారు. ఆలయ అభివృద్ధి కోసం మొదటి విరాళాన్ని ఎమ్మెల్యే సునీత అందజేశారు. ఆలయం కోసం దాతలు, ప్రజలు ముందుకొచ్చి తమ వంతు విరాళాలు అందించడం ప్రారంభించారు. అయితే ఇందులో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నేరుగా దేవాలయానికి సంబంధించిన అకౌంట్ లో జమ అయ్యేలా స్కానర్ ద్వారా చెల్లింపులు చేపట్టారు. ఈ స్కానర్ ద్వారా ఎమ్మెల్యే సునీత తొలి విరాళాన్ని అందించారు. తొలి రోజే రూ.10లక్షల రూపాయలు విరాళాల్ని దాతలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాతలను ప్రత్యేకంగా అభినందించారు. విరాళాలు నేరుగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి బ్యాంకు ఖాతాకు జమయ్యేలా చేశామన్నారు. మన దేవాలయాన్ని మనమే అభివృద్ధి చేసుకునే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. త్వరలోనే ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని.. ఆలయ ప్రాశస్త్యం కాపాడుతూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఉండే విధంగా పనులు జరుగుతాయని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# గౌరవ భారత రాష్ట్రపతి పర్యటన కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి – జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్...



అనంత కలెక్టరేట్, జూన్ 30 :( అనంత సూర్య) : జులై 01వ తేదీన గౌరవ భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరవుతున్న నేపథ్యంలో మంగళవారం సెంట్రల్ యూనివర్సిటీలో ట్రయల్ రన్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, రాష్ట్ర ఐ.ఎస్.డబ్ల్యు ఎస్పీ ఆరిఫ్, ఎయిర్ ఫోర్స్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ట్రయల్ రన్ లో భాగంగా కేంద్ర విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుంచి మెయిన్ గేట్ మీదుగా స్నాతకోత్సవ కార్యక్రమం వేదిక వద్దకు రాష్ట్రపతి కాన్వాయ్ ని తీసుకువెళ్లడం, అక్కడ ఏర్పాట్లు, రాష్ట్రపతి కాన్వాయ్ ని తిరిగి హెలిప్యాడ్ వరకు తీసుకువెళ్లడం లాంటివి విజయవంతంగా చేపట్టారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్, స్నాతకోత్సవ కార్యక్రమం వేదిక, తదితర ప్రాంతాల వద్ద బందోబస్తు మరియు భద్రత, ఇతర అన్ని ఏర్పాట్లను సమీక్షించి అధికారులకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ప్రత్యేకంగా రూమ్లను ఏర్పాటు చేయాలన్నారు. హెలిప్యాడ్ లో ఎలాంటి దుమ్ము లేవకుండా వాటరింగ్ నిత్యం కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. కాన్వాయ్ లో ఏఏ వాహనాలు ఉండాలి, అందులో ఎవరెవరు అధికారులు ఉండాలి, కాన్వాయ్ ని ఎలా తీసుకెళ్లాలి, గ్రీన్ రూమ్ ఏర్పాటు, స్నాతకోత్సవ కార్యక్రమం వేదికలో సీటింగ్ ఏర్పాటు, తదితర అన్ని రకాల అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు తక్షణమే పూర్తి కావాలని ఆదేశించారు. అధికారులకు కేటాయించిన బాధ్యతలను జాగ్రత్తగా నిర్వహించి అన్ని ఏర్పాట్లు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, తాడిపత్రి ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి, అడ్మిన్ ఏఎస్పి నాగభూషణం, ఏఆర్ అడిషినల్ ఏఎస్పి ఇలియాజ్ భాష, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, ఆర్డీఓలు రామ్మోహన్, వసంతబాబు, ఆర్బీఎస్కె శ్రీనివాస, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కిరణ్మయి, రమేష్ రెడ్డి, డిపిఓ నాగరాజునాయుడు, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, డిటిసి వీర్రాజు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిసిఓ అరుణకుమారి, డిఎస్పీలు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వెల్డింగ్ ఓనర్స్ టౌన్ ప్రెసిడెంట్ గా రాజశేఖర్ రెడ్డి





అనంతపురం, జూన్ 30 అనంత సూర్య : అనంతపురం నగర వెల్డింగ్ ఓనర్స్ ప్రెసిడెంట్ గా రాజశేఖర్ రెడ్డి ని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి వెల్డింగ్ ఓనర్స్ టౌన్ ప్రెసిడెంట్ గా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. తోటి వెల్డర్స్ కు ఎప్పుడు అండగా ఉంటూ.. ఎలాంటి సమస్య వచ్చిన కలసికట్టుగా మాట్లాడుకుని ముందుకు వెళ్తానని హామీ ఇచ్చారు.

వెల్డింగ్ ఓనర్స్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ మదార్ వలి.. అందరికి తమను ఎంపిక చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయండి - ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంత కలెక్టరేట్ జూన్ 30 (అనంత సూర్య ): హార్టీకల్చర్ హబ్ గా మారుతున్న అనంతపురం జిల్లాలో 5 రకాల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని కాంటినెంటల్ కాఫీ అధినేత చల్లా రాజేంద్రప్రసాద్ కు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు." ఉద్యాన పంటలు-ఫుడ్ ప్రాసెసింగ్-అవకాశాలు" అనే అంశం పై నగరంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న ఆర్.కే.ఫంక్షన్ హాల్లో జరిగిన కార్య నిర్వాహక సదస్సులో వారు పాల్గొన్నారు. రాష్ట్ర ఉద్యానశాఖ, ఎ.పి.ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, కాంటినెంటల్ కాఫీ వారి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కాంటినెంటల్ అధినేత చల్లా రాజేంద్రప్రసాద్ తోపాటు ఉద్యానశాఖ అధికారులు, పలువురు పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు. ముందుగా ఉద్యానపంటల ఉత్పత్తులు, ఫుడ్ ప్రాసెసింగ్ పై ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించారు. అనంతరం కాంటినెంటల్ కాఫీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనంతపురం జిల్లా ఉద్యాన పంటల ఉత్పత్తుల్లో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తోందన్నారు.ఇక్కడ



సాగునీటి వనరులు తక్కువగా ఉన్నప్పటికీ రైతులు ఎన్నో సాంకేతిక పద్ధతుల్లో పంటలు సాగు చేస్తున్నారన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి నుంచి ప్రోత్సాహం అందిస్తున్నారన్నారు. జిల్లాకు డ్రిప్ విధానాన్ని పరిచయం చేసింది, ఇజ్రాయల్ తరహా టెక్నాలజీతో పంటల సాగును ప్రోత్సహించింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని గుర్తు చేశారు. వైసీపీ అధికారంలో డ్రిప్ సరిగా ఇవ్వకపోవడం వలన రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే 300 కోట్ల రూపాయలతో రైతులకు డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేశారన్నారు. జిల్లా లోని మారుమూల గ్రామాల్లో సైతం డ్రిప్ విధానంలో సాగు కనిపిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు.జిల్లాలో నీటి కొరత లేకుండా గతంలోనే టీడీపీ ప్రభుత్వం హంద్రీనీవా కాలువ మొదటి దశను పూర్తి చేసిందని గుర్తుకు తెచ్చారు.కూటమి ప్రభుత్వ హయాంలో ప్రస్తుతం 3500 కోట్లతో కాలువను వెడల్పు చేసి అన్ని ప్రాంతాలకు నీరు అందేలా చేస్తున్నారన్నారు. అయితే పండ్ల తోటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు లాభం రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఒక్క అరటి ఏడాదికి లక్షన్నర టన్నులు ఎగుమతి అవుతోందంటే జిల్లాలో ఏ విధంగా సాగవుతోందో తెలుస్తుందన్నారు. అయితే కొన్నిసార్లు ధరలు తగ్గిపోయిన సందర్భంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం వాటిని ప్రోత్సహిస్తోందన్నారు. ఆక్రమం లోనే జిల్లాలో 5 రకాల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని కాంటినెంటల్ కాఫీ అధినేత చల్లా రాజేంద్రప్రసాద్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేయడంతో ఆయన సానుకూలంగా స్పందించారు.

# వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

అనంతపురం, జూన్ 30 అనంత సూర్య : వ్యవసాయానికి ఎలాంటి అంతరాయాలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు మండల పరిధిలోని వడ్డుపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రైతులకు ఆమె విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను అందజేశారు. రైతులు ట్రాన్స్ ఫార్మర్ల కోసం దరఖాస్తు చేసుకోగా.. వారికి ఇటీవల మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో సబ్ స్టేషన్ వద్ద ఎమ్మెల్యే సునీత చేతుల మీదుగా రైతులకు ట్రాన్స్ ఫార్మర్ల మంజూరు ధ్రువీకరణ పత్రాలతో పాటు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను అందజేశారు. ఈకార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత ఐదేళ్లలో రైతులు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల కోసం చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. దరఖాస్తు చేసుకుని సంవత్సరాలు గడుస్తున్నా.. మంజూరు కాకపోవడంతో పంటల సాగు నిలిచిపోయిందన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను మంజూరు చేయిస్తున్నామన్నారు. విద్యుత్ శాఖ అధికారులను కలిసి రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా స్తంభాలు, వైర్, ఇతర సామాగ్రి వచ్చేలా చూస్తున్నామన్నారు. ఈ రెండేళ్లలోనే 4విద్యుత్ సబ్ స్టేషన్లు తీసుకుని రావడంతో పాటు రికార్డ్ స్థాయిలో ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేయించామన్నారు. పంటలు సాగు చేసే రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సహకరించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.



# గో బ్యాక్ ధర్మేంద్ర ప్రధాన్

అనంతపురం, జూన్ 30 అనంత సూర్య : అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ కు జులై 1వ తేదీ మంగళవారం వస్తున్న కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గారు గో బ్యాక్ తో ఎస్ఎఫ్ఐ పత్రిక విలేఖరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్, జిల్లా అధ్యక్షుడు తరిమెలగిరి మాట్లాడుతూ.. జులై 1వ తేదీ అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ కి రావడానికి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధానికి ఎటువంటి అర్హత లేదన్నారు. దేశంలో అత్యధిక వెనకబడిన వర్షపాతం తక్కువ ఉన్న రెండవ ప్రాంతం అనంతపురం జిల్లా ఇలాంటి అనంతపురం జిల్లాలో సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటు విషయంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. దానికి ప్రత్యేక నిదర్శనం కేంద్ర బడ్జెట్ సందర్భంగా అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ కి కేటాయించాల్సిన 100 కోట్ల బడ్జెట్ను ఇప్పటివరకు సంపూర్ణంగా కేటాయించకపోవడం, అరకొర నిధులతో కేటాయించి సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై ఫీజులు బారాలు మోపుతూ విద్యార్థుల నుంచి హాస్టల్, అకాడమిక్ పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తూ ప్రభుత్వ విద్యను ప్రైవేటు విద్యగా మార్చే ప్రయత్నం కేంద్ర విద్యా శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వం చేస్తుందని, యూనివర్సిటీలో అన్ని డిగ్రీ, పీజీ కోర్సులను ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. అరకొర కోర్సులు ప్రారంభించి నిధుల కొరత ఏర్పాటు చేసి విద్యార్థుల నుంచి లక్షలు వసూలు చేయడం సరైన విధానం కాదన్నారు. అదే కాకుండా ప్రస్తుతం ఖాళీగా ఉన్న అన్ని విభాగాలకు ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న విద్యార్థులు అవసరాలు



దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. దానితోపాటు అనంతపురం నుంచి సెంట్రల్ యూనివర్సిటీ కు ప్రత్యేకమైన ఆర్టీసీ బస్సు నడపాల్సిన అవసరం ఉంటుందని, అనేక సమస్యలు నడుమ అనంతపురం సెంటర్ విద్యార్థులు విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి యూనివర్సిటీలో కనపడుతుందన్నారు. అంతేకాకుండా నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ కి కారణమైన ధర్మేంద్ర ప్రధాని రాజీనామా చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బంగి శివ, సూర్య ప్రకాష్, వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్ రషీద్, నవీన్ యాదవ్, జిల్లా కమిటీ సభ్యులు జాకీర్, వంశి, రజిత, భాస్కర్,యశ్వంత్, పరమేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత దూషణలు సరికాదు




అనంతపురం, జూన్ 30 అనంత సూర్య : ఒక యూట్యూబ్ ఛానల్ వేదికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై వ్యక్తిగత దూషణలు చేస్తూ త్రివ అసభ్యకర పదజాలం ను ఉపయోగించిన జనసేన పార్టీ నేత కిరణ్ రాయల్ పై వెంటనే కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వైస్సార్సీపీ సోషల్ మీడియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాబా సలామ్ ఆధ్వర్యం లో వైస్సార్సీపీ సోషల్ మీడియా రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు బెడదల శ్యాం సుందర్ రెడ్డి , కె సి శ్రీకాంత్, శ్రీకాంత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, వైస్సార్సీపీ ప్రచార విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కల్లు రమేష్ గౌడ్, అనంతపురం నగర వైసీపీ సోషల్ మీడియా అధ్యకులు గోళ్ళ శ్రావణ్ కుమార్ రెడ్డి, వైసీపీ సోషల్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శులు రవీంద్ర రాయల్, శ్రీనివాసులు, బండారు మనోజ్ కుమార్, సాయి ప్రసాద్, షామిర్ షా నగరం లోని స్థానిక 2వ పట్టణ సీఐ పుల్లయ్య కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ సోషల్ మీడియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాబా సలామ్ మాట్లాడుతూ.. రాజకీయల్లో వ్యక్తిగత దూషణలు చేస్తే అటు వైపు ఎలాంటి పార్టీ కైనా పుట్ట గతులు ఉండవని సృష్టం చేశారు. అదే విధంగా ప్రజలలో మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి గారికి వస్తున్న ప్రజా ఆదరణ ను ఓర్వలేక ఇలా వ్యక్తిగత దూషణలు చేస్తూ శునకానందం పొందుతున్నారు అని మండిపడ్డారు ఇది ఇలాగే కొనసాగితే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల లో ప్రజలే బుద్ధి చెబుతున్నారన్నారు ఇప్పటికైనా ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయాలని అదే విధంగా రాష్ట్ర అభివృద్ధి కోసం పాటు పడాలని హితవు పలికారు. ఇది ఇలాగే కొనసాగితే వైస్సార్సీపీ సోషల్ మీడియా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కూటమి నాయకుల ఇళ్లను ముట్టడి చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# నిస్వార్థంతో వైద్య సేవ చేసే వారికే కనుమరుగవుతున్న జీతాలు



అనంతపురం, జూన్ 30 అనంత సూర్య : అనంతపురం పాతూరు సిడి హాస్పిటల్ ప్రాంగణం నందు స్టాఫ్ నర్సస్, పారామెడికల్ కాంట్రాక్ట్ జేఏసీ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ జేఏసీ చైర్మన్ దిన్నె శరత్ బాబు మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ సిబ్బందికి గత నాలుగు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వేతనాల కోసం పలుమార్లు ఉన్నత అధికారులకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ ఫలితం లేకపోవడం అలాగే విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద 6500 వైద్య సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టినప్పటికీ ఎటువంటి పురోగతి లేదని తెలిపారు. ప్రజలకు నిస్వార్థ సేవలు అందిస్తున్నటువంటి వైద్య ఆరోగ్య సిబ్బందికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాల్సిన వారిని విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలనటువంటి వేతనాలు అందులోనూ సకాలంలో అందకపోతే జీవనం సాగించడం కష్టతరమవుతుందని. ప్రస్తుత నిత్యవసర వస్తువులు ఆకాశాన్ని తాకుతుంటే మా వేతనాలు అంతంత మాత్రమే అని స్థానికంగా నివాసం ఉన్న భవనాలకు అద్దె చెల్లించ లేక, పిల్లలకు ఫీజు కట్టలేక, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు మందులు కొనలేని నిస్సహాయ స్థితిలో ఉన్నామని మా ఆవేదనను గుర్తించాలని తెలియజేశారు. మా ఆరోగ్యాలకు కూడా ఎటువంటి భద్రతా లేదని ఇప్పటికే ఎక్కువ శాతం అనారోగ్యంతో బాధపడుతున్న మని వాపోయారు. కోవిడ్ మహమ్మారని తరిమికొట్టడంలో ముందుండి పోరాడిన వాళ్ళం.. ఇప్పుడు మా జీవితాల్లో వెనకబడ్డామని, ఇప్పటికైనా మమ్మల్ని గుర్తించి రెగ్యులర్ చేయాలని రెగ్యులర్ చేసే వరకు సకాలంలో వేతనాలు వంద శాతం గ్రాస్ శాలరీ, హెల్త్ కార్డ్స్, రెగ్యులర్ వారి మాదిరిగానే ట్రాన్స్ఫర్స్,డ్యూటీ లో మరణించిన వారికి 15 లక్షలు ఆర్థిక సహాయం అలాగే వారి కుటుంబం లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరడమైనది. జేఏసీ కన్వీనర్ టి వి నారాయణ మాట్లాడుతూ వైద్య విధాన పరిషత్ నిధి పోర్టల్ సమస్య పూర్తయినప్పటికీ ఎక్స్టెన్షన్ ఆర్డర్స్ కలపకుండా బిల్ పెట్టడం వల్ల జీతాలు మరింత ఆలస్యం అవుతున్నాయి తాడిపత్రి క్లర్క్ నిర్లక్ష్య ధోరణి వల్ల కేవలం తాడపత్రి ఏరియా హాస్పిటల్ కి మాత్రం నాలుగు నెలల నుంచి జీతాలు రావడం లేదని ఇప్పటికైనా వారిలో చలనం రావాలని తెలియజేశారు.

అనంతపురం జిల్లా స్టాఫ్ నర్స్ స్ట్రగల్ కమిటీ ప్రెసిడెంట్ ప్రశాంతి మాట్లాడుతూ వైద్య సిబ్బందికి విదేశాల్లో ఉన్నటువంటి విలువ మన ఇండియాలో లేనందున అందరూ విదేశాల వైపు మక్కువ చూపుతున్నారు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మన్ హేమలత, జిల్లా కోఆర్డినేటర్ లావణ్య, జేఏసీ కో కన్వీనర్ ఎం. వెంకటేష్ నాయక్ పాల్గొన్నారు.

Editor, Published and Owned by C Hari Krishna, Published from D.no 1-3-780, Rajaka Nagar, Anantapur - 515001, Printed from NALIVELI EXPRESS PRINTERS Hno. 1-1A9T-10, Main Road, Pattikonda, Kurnool 518380, EDITOR : C HARI KRISHNA" Mobile number: 9182495405